# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక

నిజం మా నైజం


పంచాంగం - 23 నవంబర్ 2025 - ఆదివారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
మార్గశిర మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:29
సూర్యాస్తమయం - సా. 5:35
తిథి - తదియ రా. 7:23 వరకు
తరువాత చవితి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - మూల రా. 7:18 వరకు
తరువాత పూర్వాషాఢ
యోగం - ధృతి మ. 12:04 వరకు
కరణం - గరజి రా. 7:23 వరకు, గరజి రా. 7:23 వరకు
వర్జ్యం - ఉ. 6:01 నుండి ఉ. 7:47 వరకు
దుర్ముహూర్తం - సా. 4:06 నుండి సా. 4:51 వరకు
రాహుకాలం - సా. 4:12 నుండి సా. 5:35 వరకు
యమగండం - మ. 12:02 నుండి మ. 1:25 వరకు
గుళికాకాలం - మ. 2:49 నుండి సా. 4:12 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:53 నుండి తె. 5:41 వరకు
అమృత ఘడియలు - మ. 12:24 నుండి మ. 2:11 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:40 నుండి మ. 12:24 వరకు


సంపుటి: 3 సంచిక: 60 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, నవంబర్ 23 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,




### సత్యసాయి ఆశీస్సులతో

## అగ్రస్థానానికి భారత్

**సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి**

**సాయి సమాధి వద్ద నివాళి అర్పించిన రాధాకృష్ణన్**

**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి ఆశీస్సులతో 2047 నాటికి భారత్ అగ్రస్థానానికి చేరుతుందని ఆశిస్తున్నట్టు ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ తెలిపారు. సత్యసాయి విద్యాసంస్థ స్నాతకోత్సవంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉప రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నవంబర్ 22 విశిష్టత గురించి సీఎం చెప్పగానే వస్తానని చెప్పా. ఇప్పటికే దేశంలో ముగ్గురు ప్రముఖులు పుట్టపర్తిని

మిగతా2లో...

### విశ్వప్రేమకు ప్రతిరూపం

# సత్యసాయి

- సాయి బోధనలు లక్షల మందికి మార్గనిర్దేశనం
- పుట్టపర్తి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము



**పుట్టపర్తి,నవంబర్ 22 :** సత్యసాయి మహాసమాధిని దర్శించుకోవడం తన అదృష్టమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శత జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న అనతంరం రాష్ట్రపతి ప్రసంగించారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారు. ఆయన బోధనలు లక్షల మందికి మార్గం చూపాయి. ఆయన సందేశంతో కోట్ల మంది భక్తులు మానవ సేవ చేస్తున్నారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపు తున్నానని రాష్ట్రపతి అన్నారు. పుట్టపర్తి సత్యసాయి

మిగతా2లో...

### పెన్నే కదాని తృణీకరిస్తే

# గన్నై కూల్చింది

- కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
- ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
- చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
- ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
- అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పా టు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగి ంచారు. ఉద్యమానికి కవులు,

మిగతా2లో...

### తెలంగాణలో డిసిసి అధ్యక్షుల

## నియామకాలు

**ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు**



2లో

## రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

**రేవంత్‌తో మధ్యప్రదేశ్ సిఎం యాదవ్ భేటీ**



**హైదరాబాద్,నవంబర్ 22 :** హైదరాబాద్‌లో రాష్ట్రపతి దరౌపది ముర్ము పర్యటన ముగిసిం ది. ఒకరోజు పర్యటన కోసం వచ్చిన ఆమె శనివారం మధ్యాహ్నం ఇక్కడి నుంచి పుట్టపర్తికి

మిగతా2లో...

### ప్రపంచ సంరక్షుడిగా

# హిందూ సమాజం

- హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ప్రమాదం
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



**ఇంఫాల్,నవంబర్ 22:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యా లు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు. జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని,

మిగతా2లో...



### దేశ అభివృద్ధిలో

# మైలురాయి

**- కొత్త లేబర్‌కోడ్‌పై చంద్రబాబు వ్యాఖ్య**

**అమరావతి, 22 :** కొత్త లేబర్ కోడ్స్.. భారత అభివృద్ధి దిశలో మైలురాయి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులుగా ఇవి నిలుస్తాయని చెప్పారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా

మిగతా2లో...

### స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా

# రిజర్వేషన్లు

**- పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ**



**హైదరాబాద్,నవంబర్ 22:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచా యతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్ల ను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు

మిగతా2లో...

### అన్నపూర్ణ స్టూడియోను

## సందర్శించిన భట్టి

- ఫిల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా
- అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన



**హైదరాబాద్,నవంబర్ 22 :** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు. మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరా బాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్ మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో

మిగతా2లో...

### 5లక్షల కోట్ల భూములకు

# రెక్కలు

- 5వేల కోట్లకే అస్మదీయులకు కట్టబెట్టే కుట్ర
- ప్రభుత్వ తీరును తప్పపట్టిన హరీష్ రావు



**హైదరాబాద్,నవంబర్ 22 :** పారిశ్రామిక అవసరాల కోసం 50-60 ఏళ్ల కిందట కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు

మిగతా2లో...

### మావోయిస్టు పార్టీకి

# మరో భారీ షాక్

- వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
- లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
- గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి



2లో

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

(మొదటి పేజీ తరువాయి)

కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు.

# స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

**హైదరాబాద్,నవంబర్ 22 :** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విభేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# 5లక్షల కోట్ల భూములకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో.. అజామాబాద్ పారిశ్రామిక భూములను క్రమబద్ధీకరించినప్పుడు.. ఎస్‌ఆర్‌ఓ రేట్ల కంటే 100శాతం నుంచి 200 శాతం అధికంగా వసూలు చేయాలని ఒక చట్టం చేశాం. కానీ, కాంగ్రెస్ కేవలం 30 శాతానికే అప్పగించాలని చూస్తోంది. 7 రోజుల్లో దరఖాస్తులు 7 రోజుల్లో ఆమోదాలు 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎవరికి లాభం చేకూర్చడానికి ఈ వేగవంతమైన ప్రక్రియ అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు తీరని నష్టం చేస్తున్నారు. రెండు సంవత్సరాల బ్జడెట్‌కు సరిపడా నిధులు వచ్చే నిర్ణయాన్ని ఏకపక్షంగా ఎలా తీసుకుంటారని నిలదీసారు. మంత్రిమండలి, అసెంబ్లీలో చర్చించకుండా ఎలా నిర్ణయం తీసుకుంటారు? రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద ఎలా అప్పగిస్తారు? రెండు నెలల్లోనే ప్రక్రియ అంతా పూర్తి చేయటం వెనుక కుట్ర ఏమిటి? భూములను బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తే.. రూ.5లక్షల కోట్లు వస్తాయి. ప్రభుత్వ అవసరాలకు కూడా భూమి లేకుండా ఎలా విక్రయిస్తున్నారు.

# రాష్ట్రపతికి గవర్నర్, సిఎంల వీడ్కోలు

(మొదటి పేజీ తరువాయి)

బయలుదేరి వెళ్లారు. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్ రెడ్డిలు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిఎం ము÷-మకు జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మేయర్ విజయలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు తెలిపారు. యాదవ్‌ను సిఎం సాదరంగా ఆహ్వానించారు.

# 9 మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

**హైదరాబాద్, నవంబర్ 22 :**తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇది లా ఉండ గా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికా రులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధి కారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# పోలీసుల విచారణలో సహకరించని రవి

## విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

### మూడోరోజు ముగిసిన విచారణ




**హైదరాబాద్, నవంబర్ 22 :**సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు.. తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్కులు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు.

# విశ్వప్రేమకు ప్రతిరూపం సత్యసాయి

(మొదటి పేజీ తరువాయి)

బాబా బోధనలు ఎంతోమందని ప్రభావితం చేశాయని అన్నారు. లక్షలాది మందికి మార్గం చూపాయని వ్యాఖ్యానించారు. పుట్టపర్తికి వచ్చిన రాష్ట్రపతికి సీఎం, మంత్రులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పుట్టపర్తిలోని పూర్ణచంద్ర ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముర్ము పాల్గొన్నారు. విశ్వప్రేమకు ప్రతిరూపంగా సత్యసాయి జీవించారని కొనియాడారు. బాబా సందేశంతో కోట్లాదిమంది భక్తులు మానవ సేవ చేస్తున్నారని ప్రశంసించారు. సత్యసాయి ట్రస్టు ద్వారా ఎంతో మందికి వైద్య సేవలు అందించారని కీర్తించారు. ఈ ట్రస్టుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానని ద్రౌపది ముర్ము పేర్కొన్నారు ఆమె వెంట ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఉన్నారు. అంతకుముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి చంద్రబాబు, లోకేశ్ ఘన స్వాగతం పలికారు.

# సత్యసాయి ఆశిస్సులతో అగ్రస్థానానికి భారత్

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించారు. సమాజ సేవ కోసం సత్యసాయిబాబా నాయకులను తయారు చేశారు. విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని లోకేశ్ ఆహ్వానించగానే అందరూ స్వాగతించారు. విద్యార్థులు దేశ నాయకులుగా ఎదుగుతారనేందుకు ఇదే నిదర్శనం. జీవితంలో ప్రతి రోజూ చాలా కీలకం. మానవ జీవితాలు యాంత్రికంగా, ఆధ్యాత్మికంగా సాగుతున్నాయి. విద్యాసంస్థ ద్వారా క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం నేర్పుతున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పే కేంద్రంగా సత్యసాయి విద్యాసంస్థ విలసిల్లుతోందని ఉప రాష్ట్రపతి అన్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. సత్యసాయి మహా సమాధి వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ తదితరులు ఉన్నారు. అనంతరం.. పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు.వ్యక్తిత్వ కేంద్రంగా సత్యసాయి వర్సిటీ నిలుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'సత్యసాయి వర్సిటీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. ప్రత్యేక ఆశయంతో సత్యసాయిబాబా భూమిపైకి వచ్చారు. సత్యసాయి.. భగవాన్ సాయి సిద్ధాంతం వ్యాప్తి చేశారు. క్రమశిక్షణ, ప్రేమ, సేవాభావం కలిగి ఉండాలని చెప్పారు. భారత్.. వేల ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలతో వర్ధిల్లుతోంది. వసుధైక కుటుంబం.. ప్రపంచమంతా ఒకే కుటుంబం అనేది మన సంస్కృతిలో ఉంది. సత్యసాయి విద్యాసంస్థ నైతికత, విలువలతో కూడి ఉంటుంది. విద్యార్థులకు ఆధ్యాత్మికత, సేవాభావాన్ని విద్యాసంస్థ నేర్పిస్తుంది. అందరినీ ప్రేమించాలి.. సేవ చేయాలి అనేది భగవాన్ సాయి సిద్ధాంతం. సహాయ గుణం కలిగి ఉండాలే కానీ, ఎవరినీ నొప్పించవద్దనేది సిద్ధాంతం. సత్యం, ధర్మ, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు సూత్రాలు చెప్పారని సీఎం అన్నారు.

# తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 22 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ - డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ - ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం -దేవి ప్రసన్న, భువనగిరి - బీర్ల ఐలయ్య, గద్వాల - రాజీవ్ రెడ్డి, హన్మకొండ - ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ - సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల - నందయ్య, జనగాం - ధన్వంతి, జయశంకర్ - భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి - మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

# ప్రపంచ సంరక్షుడిగా హిందూ సమాజం

(మొదటి పేజీ తరువాయి)

హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువు లేనని, హిందూ వారసత్వానికి చెందినవారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు. దేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూ డదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారు. నక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్యు డు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం.

# దేశ అభివృద్ధిలో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టు చేశారు. వీటితో ఉద్యోగుల భద్రత మరింత బలోపేతమవుతుందని, వేతనాల హామీ ఉంటుందని పేర్కొన్నారు. కార్మికుల గౌరవం, హక్కులకు ప్రాముఖ్యత లభిస్తుందని వివరించారు. గిగ్ వర్కర్లకు ప్రత్యేక రక్షణతో పాటు మహిళలకు మరింత సమానత్వం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. భారత కార్మిక విధానాలను అంతర్జాతీయ ప్రమాణాలకు సమీపంలోకి తీసుకువచ్చే కీలక అడుగు అని వివరించారు. ఈ చరిత్రాత్మక సంస్కరణను ఆమోదించిన ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు.

# అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానీకే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఆపరేషన్ కగార్ అంటే ఆదివాసీల హక్కులను హరించి వేయడమే

- మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.
- CPI(ML%) మాస్ లైన్, CPI

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** కేంద్రంలో ఉన్న బిజెపి మతోన్మాద ఫాసిస్టు పార్టీ మధ్య భారతంలోని అడవుల మీద యుద్ధం చేస్తూ, ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసీలను చంపివేయడం అత్యంత కిరాతకమని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, సిపిఐ సూర్యాపేట పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. మారేడుమిల్లి ఎన్కౌంటర్ పై సిట్టింగ్ జడ్జి తో న్యాయ విచారణ చేయాలని, ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ దగ్గర సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్,సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 మార్చి 30 నాటికి మావోయిస్టులను అంతం చేస్తానని హెూం మంత్రి అమిత్ షా ప్రకటించడం




మానవ హక్కుల ఉల్లంగనేనని అన్నారు. అడవులలో ఉన్న ఆదివాసీలైన, నక్సలైట్లయినా వాళ్లు భారత పౌరులేనని, భారత పౌరులను భారత ప్రభుత్వం ఎందుకు చంపుతుందో వివరించాలని డిమాండ్ చేశారు. లక్షలాది ఎకరాల అడవులలో దాగివున్న అటవీ సంపద ఖనిజ సంపదలను అంబానీ ఆదాని లాంటి బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టడం కోసమే ఈ ఆపరేషన్ కగారు అని అన్నారు. వైద్యం కోసం విజయవాడకు వచ్చిన హిడ్మాను, ఆయన సహచరులను నిరాయుధంగా పట్టుకొని, తీవ్ర చిత్రహింసలకు గురి చేసి చంపడం దుర్మార్గమని అన్నారు. హిడ్మా ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలని అన్నారు. వ్యక్తులను చంపినంత మాత్రాన, ఆశయాలు అంతం కావని అన్నారు. సమాజంలో దోపిడీ ఉన్నంతవరకు విప్లవోద్యమాలు ఉవ్వెత్తున ఎగసిపడతాయని అన్నారు. విప్లవోద్యమాన్ని అణిచివేయడం అమిత్ షా వల్ల కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసన్న, సిపిఐ చివ్వేంల మండల అధ్యక్షుడు కంభంపాటి రాము,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసిఐ నాయకులు ఐతరాజు వెంకన్న, మోహన్, నారాయణ, గౌరమ్మ , పద్మ,నాగయ్య,శ్రీను, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ పార్టీ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మాలోత్ చందర్రావు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరిక

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట** సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మాలోత్ చంద్రావు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరడం జరిగింది. కామ్రేడ్ చంద్రావుకు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించి, విప్లవ ఉద్యమాలు నిర్మిస్తున్న పార్టీ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ మాత్రమే అని అన్నారు. భారతదేశ దళారీ పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించి, కార్మిక వర్గ పక్షపాత వైఖరితో సోషలిస్టు సమాజాన్ని నిర్మించడమే మాస్ లైన్ పార్టీ లక్ష్యం అన్నారు. ఇందుకోసం కలిసి వచ్చే అన్ని శక్తులను




కలుపుకొని విప్లవోద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మార్క్సిజాన్ని అన్వయించకపోతే విప్లవోద్యమం నష్టాల పాలవుతుందని అన్నారు. కామ్రేడ్ చందర్రావు మాట్లాడు తూ మాస్ లైన్ పార్టీ రాజకీయాలతోటి ఏకీభవించి పార్టీలో చేరుతున్నానని అన్నా రు. పార్టీ ఏ కార్యక్రమం పిలుపునిచ్చిన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఆరోగ్య విద్యలో

# ఫార్మాసిస్ట్ కీలక పాత్ర పోషిస్తుంది...

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

సమాజ ఆరోగ్య విద్యలో ఫార్మాసిస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని వికాస్ కాలేజీ ఫార్మసి సైన్సెస్ చైర్మన్ కె.రాందాస్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐపిఏ లోకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నవంబర్ 17 నుండి 22 వరకు ప్రపంచ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా కొత్త బస్టాండ్ నుండి మెడికల్ కాలేజీ వరకు ఫార్మసీ విద్యార్థులతో ర్యాలీ ద్వారా అవగాహన కలిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ జాతీయ వ్యాప్తంగా ఫార్మసిస్ట్ వారోత్సవాలు జరుగుతున్నాయన్నారు. కరోనా తరువాత ఫార్మసిస్ట్ విలువలు పెరిగాయని తెలిపారు. అంటు వ్యాధుల వ్యాప్తిని తగ్గించడంలో ,సమాజ ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్ట్ పాత్ర అత్యంత కీలకంగా పెరుగుతుందన్నారు. ఆరోగ్య వ్యవస్థలో స్వీయ ఔషధ వినియోగం,తప్పు మందుల వినియోగం పట్ల సమస్యలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫార్మసిస్ట్ ప్రజలకు సరైన మందుల వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రజా ఆరోగ్య రక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఫార్మసిస్ట్ ప్రజా




ఆరోగ్య లక్షణాలు ముందు వరుసలో నిలిచి సమాజ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆడెపు రమేష్,డాక్టర్ స్వరూప, పరిపాలన అధికారి దేవులపల్లి వినయ్ కుమార్, నీలమ్మ,భవాని, తులసి,నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతకై పోలీసు తపన

- **కుటుంబాల కోసం స్వియరక్షన జాగ్రత్తలు తప్పనిసరి .**
- **ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి .**
- **క్రాసింగ్ ల వద్ద రోడ్డు దాటడంలో స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉండాలి .**
- **నరసింహ ఐపిఎస్ , ఎస్పీ సూర్యాపేట జిల్లా .**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**

రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది, దీనిలో భాగంగా రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తుంది, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం, గ్రామీణ రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 65 కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్ జంక్షన్ ను పరిశీలించారు. వాహనాల యొక్క వేగం, ప్రజల రాకపోకలు, రోడ్డు క్రాసింగ్, ఇంజనీరింగ్ లోపాలు, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడ్ ల ఏర్పాటు మొదలగు అంశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీస్ నిరంతరం ప్రజల రక్షణలో కృషి చేస్తుంది, ప్రజాభద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తపనతో ముందుకు వెళు తున్నామని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానిక ప్రజలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాద స్థలాల వద్ద స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉంటూ రోడ్లు దాటాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై వాహన నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని, రోడ్ల వెంట ఎక్కడపడితే






అక్కడ వాహనాలను పార్కింగ్ చేయద్దు అని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 43 రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష, ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

# ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ :** ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మక్తల్ పట్టణంలో మహిళలకు శనివారం ఇందిరమ్మ చీరలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను నాణ్యమైన చీరలు అందజేస్తుం దన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ




పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. డిసెంబర్ ఒకటిన రూ.4,500 కోట్ల బడ్జెట్‌తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. మక్తల్- నారాయణపేట 4 లేన్ ల రహదారికి, నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు .

# ఫుట్‌పాత్‌లపై షాపులు కూల్చివేతలు మొదలు

**హైదరాబాద్ :** నగరాల్లో పాదచారులు సురక్షితంగా నడవడానికి.. రోడ్డు ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి ఫుట్‌పాత్‌లను (నడిచే దారులు) నిర్మిస్తారు. కానీ.. దురదృష్టవశాత్తూ, తెలంగాణలోని ప్రధాన నగరాలలో ఈ దారులు ఇప్పుడు తాత్కాలిక దుకాణాలు, వ్యాపార సంస్థల ఆక్రమణకు గురవుతున్నాయి. ముఖ్యంగా.. నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై ఈ సమస్య మరింత తీవ్రంగా



ఉంది. హైదరాబాద్ లోని అతిపెద్ద కూడళ్లలో ఒకటైన ఆరాంఘర్ జంక్షన్ (పిల్లర్ నంబర్ 294 పరిధి) వద్ద.. ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ పలువురు వ్యాపారులు ఫుట్‌పాత్‌లను యథేచ్ఛగా ఆక్రమించి.. స్థిరమైన, తాత్కాలిక షాపులను నిర్మించుకున్నారు. దీని కారణంగా రోడ్డుపై నడవాల్సిన పాదచారులు బస్సుల దారిలో.. వాహనాల మధ్యలో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది కేవలం పాదచారులకే కాక.. ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నెమ్మదించడానికి, ప్రమాదాలు జరగడానికి కూడా ప్రధాన కారణంగా మారుతోంది. ఈ ఆక్రమణల వల్ల స్థానిక ప్రజలు, ప్రయాణికుల నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులకు తరచుగా ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల మేరకు.. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు.. టౌన్ ప్లానింగ్ సిబ్బంది శనివారం (నవంబర్ 22) ఉదయం భారీ స్థాయిలో కూల్చివేత ఆపరేషన్‌ను చేపట్టారు. ఆక్రమణలను తొలగించే క్రమంలో.. రంగంలోకి దిగిన కొందరు వీధి వ్యాపారులు అధికారుల పనిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీనితో ఆరాంఘర్ చౌరస్తా వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పరిస్థితి చేయి దాటకుండా ఉండేందుకు.. అధికారులు భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళన చేస్తున్న వ్యాపారులను బలవంతంగా చెదరగొట్టి కూల్చివేత పనులను పూర్తి చేశారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ అనేది పట్టణ ప్రణాళికలో తీవ్రమైన సమస్య. నగరపాలక సంస్థలు, రహదారులు, భవనాల శాఖ నిధులు ఖర్చు చేసి నడిచే వారి కోసం నిర్మించిన ఈ దారులను ఆక్రమించడం కేవలం ప్రజా ధనాన్ని వృథా చేయ డమే కాదు.. ప్రజల భద్రతా హక్కులను కూడా హరించడమే అవుతుంది. ఈ ఆక్రమణల వల్ల వీధి లబ్ధి పొందుతున్నప్పటికీ.. వందల మంది ప్రజలు నిత్యం ప్రమాదాల అంచున ప్రయాణిస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికల వేళకలెక్టర్ల బదిలీలు

## ఈ 4 జిల్లాలకు కొత్త కలెక్టర్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. పరిపాలన యంత్రాంగాన్ని మరిం త పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇప్పటికే 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు ఐఏఎస్ అధికారుల బదిలీలపై (కలెక్టర్ల బదిలీలు) దృష్టి సారించింది. ఈ మేరకు పలు జిల్లాల కలెక్టర్లను మార్చేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. ముఖ్యంగా.. మూడు నుంచి




నాలుగు జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించేందుకు రంగం సిద్ధమైంది. ఈ జాబితాలో రాజన్న సిరిసిల్ల, నిర్మల్, పెద్దపల్లి, రంగారెడ్డి వంటి కీలక జిల్లాలు ఉన్నట్లు తెలుస్తోంది. నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పరిపాలనలో వేగం, పారదర్శకత కోసం ఈ మార్పులు అవసరమని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత కలెక్టర్ల పనితీరు.. ముఖ్యంగా సంక్షేమ పథకాల అమలులో వారి నిబద్ధతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పలు ప్రభుత్వ సమావేశాలు, సమీక్షా సమావేశాలలో అధికారుల పనితీరును మెరుగుపరుచుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచనలు చేస్తూనే వస్తున్నారు. ఈ క్రమంలో.. ఎన్నికల నిర్వహణకు ముందు సమర్థవంతంగా, కావడానికి ముందుగానే.. ఎన్నికల విధులను పర్యవేక్షించడానికి వీలుగా.. సమర్థులైన జిల్లా అధికారులను నియమించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల నిర్వహణలో జిల్లా కలెక్టర్ల పాత్ర అత్యంత కీలకం కాబట్టి, ఈ బదిలీలు కీలకమైనవిగా పరిగణించబడుతున్నాయి. అదనంగా.. గత ప్రభుత్వ హయాంలో పనిచేసిన కొందరు అధికారులపై కొన్ని ఆరోపణలు, పనితీరు లోపాలు ఉన్నట్లుగా ప్రభుత్వానికి నివేదికలు అందాయి. అటువంటి వారిని తప్పించి, నూతన ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేసే అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఈ ఐఏఎస్‌ల బదిలీల పరిపాలన వేగం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ బదిలీల ప్రక్రియ వచ్చే వారంలోనే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# శివాలయ భూమిపై సర్వే చేపట్టాలి

**మోటకొండూర్, నవంబర్ 22 :** మోటకొండూర్ మండల కేంద్రంలోని శివాలయానికి సంబంధించిన భూమిపై వెంటనే సర్వే నిర్వహించాలని, అట్టి భూమిని గుర్తించి హద్దులు పెట్టాలని కోరుతూ శివాలయ, అయ్యప్ప స్వామి భక్తులు శుక్రవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ నాగదివ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆలయానికి చెందిన సుమారు 3 ఎకరాల భూమి కబ్జాకి గురైందని ఆరోపించారు. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకున్నట్లు తెలిపారు. కావునా ఈ భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, శాశ్వత పరిష్కారం కోసం వెంటనే క్షేత్ర స్థాయి సర్వేను చేపట్టాలని కోరారు. భక్తుల భావోద్వేగాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు భాస్కరుణి రఘునాథరాజు, ఎగ్గిడి కృష్ణ, గాజుల బాలరాజు, కనపర్తి నాగేశ్వర్ రావు, జీవిలికపల్లి రాములు, సిరబోయిన వెంకట్ మల్లేశ్, బాల్ద నర్సింహులు, తండ మల్లేశ్, వంగాల మల్లేశ్ పాల్గొన్నారు

TO-DAY TELANGANA
Telugu News Paper
తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# అల్లూరి జిల్లాలో పోలీసుల ఆంక్షలు



**అల్లూరి జిల్లా, నవంబరు 22:** మారేడుమిల్లి అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఏపీ పోలీసులు ఆంక్షలు విధించారు. మన్యంలోకి రావద్దని ప్రజాప్రతి నిధులకు ఆదేశాలు జారీ చేశారు. సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని సూచించారు. (ఆది వారం) దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు మావోయిస్టులు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. అయితే, వరుస ఎన్‌కౌంటర్లతో హడలిపోతున్నారు గిరిజనులు. ఏవోబీ సరిహద్దు ప్రాంతంతో పాటు మారేడుమిల్లి అడవుల్లో పోలీసుల కూంబింగ్ కొనసాగుతోంది. మైదాన ప్రాంతాల్లోనూ మావోయిస్టుల కోసం నిఘా పెట్టారు ఏపీ పోలీసులు.మృతదేహాలకు పోస్టుమార్టమ్ పూర్తి..మరోవైపు, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్‌కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 10 మంది మృతదేహాలకు పోస్టుమార్టమ్ పూర్తి చేసి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. మావోయిస్టు కీలకనేత సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన సతీమణి రాజేతో పాటు మరో కీలకనేత ఏవోబీ ఇన్‌చార్జ్ టెక్ శంకర్, మల్ల, జ్యోతి, లోకేశ్, కరమ్ షమ్మీ, లక్మల్, కమ్లు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.సురేశ్ అలియాస్ రమేశ్, సైను అలియాస్ వాసు, అనిత, మృతదేహాలకు (శనివారం) పోస్టుమార్టమ్ నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగిస్తున్నారు. కుటుంబ సభ్యుల డీఎన్ఏ ఆధారంగా మావోయిస్టుల మృతదేహాలను అప్పగిస్తున్నారు. టెక్ శంకర్ మినహా మృతిచెందిన మావోయిస్టులంతా చత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాకు చెందిన వారేనని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరం ఏరియా ఆస్పత్రి వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు ఏపీ పోలీసులు.

# పోలీసులు ఖాకీ బదులు ఎల్లో దుస్తులు వేసుకుంటున్నారని వైసీపీ ఎమ్మెల్సీ తీవ్ర వ్యాఖ్య





**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థ పనితీరు నానాటికి దిగజారిపోతుందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణివిమరి ్శంచారు. ప్రజల కోసం కాకుండా పాలకుల రక్షణ కోసం పనిచేస్తుందని శనివారం మీడియా సమావేశంలో ఆరోపించారు. కేంద్ర హెూంశాఖ ఇచ్చిన నివేదిక ప్రకారం బిహార్ లాంటి రాష్ట్రానికి 15 వ స్థానం రాగా , ఏపీ పోలీసు శాఖకు వందకు 16.70 పాయింట్లు మాత్రమే వచ్చాయని పేర్కొన్నారు.పోలీసు వ్యవస్థలను చంద్రబాబు, లోకేష్ భ్రష్టు పట్టించారని వెల్లడించారు. పోలీసులు ఖాకీ బదులు ఎల్లో దుస్తులు వేసుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మూడు సింహాల పోలీసులు, మూడు పార్టీలకు తొత్తులుగా మారాయని విమర్శించారు. ఏపీలో రెడ్‌బుక్ పాలనను కొనసాగిస్తున్నారని విరుచుకుపడ్డారు.హెూంమంత్రి వంగలపుడి అనిత అసమర్ధ పాలన కారణంగా పోలీసు వ్యవస్థ దిగజారిందని అన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, మహిళలు, చిన్నారులపై దౌర్జన్యాలను అరికట్టడంలో విఫలమయ్యారని తెలిపారు. అసమర్ధ పాలనకు కారకులైన చంద్రబాబు, హెూంమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ హయాంలో పోలీసు శాఖకు 85 అవార్డులు వచ్చాయని తెలిపారు.

# పరకామణి చోరీ కేసు జర్నలిస్టు భద్రతపై హైకోర్టు కీలక ఆదేశాలు




**అమరావతి, నవంబర్ 22:** పరకామణి చోరి కేసులో సీఐడీ విచారణకు ఆదేశించాలని పిటిషన్ వేసిన జర్నలిస్ట్ శ్రీనివాసులుకు భద్రత కల్పించాలని ఏపీ హైకోర్టుఆదేశాలు జారీ చేసింది. తనకు బెదిరింపులు వస్తున్నాయని, భద్రత కల్పించాలని కోరుతూ జర్నలిస్ట్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ నెల 15న తనకు భద్రత కల్పించాలంటూ వినతి పత్రం సమర్పించినా కూడా పోలీసుల నుంచి స్పందన రాలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై (శనివారం) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఉత్తర్వులు ఇచ్చింది.జర్నలిస్టుకు భద్రత కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీకి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. పరకామణి కేసులో సాక్షులు, నిందితుడికి భద్రత కల్పించేలా సంబంధిత జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ డీజీ, రాష్ట్ర డీజీపీకి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా న్యాయస్థానం గుర్తుచేసింది. కేసు దర్యాప్తు ముగిసే వరకు పిటిషనర్‌కు భద్రత కల్పించాలని తిరుపతి జిల్లా ఎస్పీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.కాగా.. రెండు రోజుల క్రితం ఇదే కేసులో నిందితుడు సీవీ రవికుమార్, సాక్షులకు భద్రత కల్పించాలని సీఐడీ డీజీని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఫిర్యాదుదారుడు సతీష్ కుమార్.. తిరుపతిలో దర్యాప్తు అధికారి ముందు హాజరయ్యేందుకు వెళుతూ అనూహ్యరీతిలో మరణించడం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన న్యాయస్థానం నిందితుడు, సాక్షులకు దర్యాప్తు పూర్తి అయ్యే వరకు భద్రత కల్పించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.

# జనసేన కమిటీలపై పవన్ కల్యాణ్ ఫోకస్




**అమరావతి, నవంబరు 22:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ నిర్మాణంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. జనసేన కమిటీల నిర్మాణం, కూర్పుపై కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై కార్యకర్తల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. పార్టీ కమిటీల నిర్మాణం, వాటి కూర్పుపై పార్టీ ముఖ్యులకు దిశానిర్దేశం చేశారు పవన్ కల్యాణ్పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కార్యకర్తల మనోభావాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని పవన్ సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో బలమైన నేతలు ఉన్నారని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. అక్కడ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి, పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం నిర్ణయించారు. అధినేత ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలను అనుసరించి వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చిస్తోంది పార్టీ కేంద్ర కార్యాలయ బృందం.పార్టీ శ్రేణులు అందిస్తున్న సూచనలను నమోదు చేస్తున్నారు జనసేన హై కమాండ్.

# పుట్టపర్తికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్



**శ్రీ సత్యసాయి జిల్లా:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తిలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. శనివారం ఉదయం వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. తాజాగా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు.సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, అధికారులు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పూర్ణచంద్ర ఆడిటోరియం వద్దకు చేరుకున్నారు. శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను తిలకిస్తున్నారు. కాగా, మరికాసేపట్లో సత్యసాయి బాబా మహా సమాధిని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకోనున్నారు.

# అమరావతిపై త్వరలోనే అధికారిక గెజిట్



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అధికారికంగా ధ్రువీకరించే గెజిట్ బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో పెట్టనున్నారు. ఈ గెజిట్ ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. త్వరలో జరిగే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో అమరావతి రాజధాని బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం హెూం శాఖలో ఫైల్ క్లియర్ అయ్యిందని.. న్యాయ శాఖలో పరిశీలనలో ఉందని సమాచారం. అమరావతిలోని సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో పెమ్మసాని చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన హామీల అమలులో భారీ పురోగతి సాధించామని తెలిపారు. ఇప్పటివరకు 98 శాతం మంది రైతులకు రిటర్న్ ప్లాట్ల పంపిణీ పూర్తయ్యిందని పేర్కొన్నారు. మిగిలిన రెండు శాతం సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దేందుకు దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే 15 ఏండ్లలో జనాభా పెరుగుదల, ఆర్థిక కార్యకలాపాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాలు, గ్రీన్ ఏరియాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఇప్పటికే అనేక అంతర్జాతీయ సంస్థలు ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు.

# అపోహలు నమ్మొద్దు ఆరు నెలల్లో పరిష్కరిస్తాం



**అమరావతి, నవంబర్ 22:** రాజధాని రైతుల సమస్యలపై చర్చిం చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ (శని వారం) భేటీ అయ్యింది. ముగ్గురు సభ్యులతో కమిటీని సీఎం నియమించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేతృత్వం లో రాయపూడి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యాలయంలో సమావేశం జరుగగా.. రైతుల సమస్యలపై చర్చించారు. అనం తరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు.సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు.గ్రామకంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వరికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తామన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు.90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటి ంచారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళుపోయా యన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నా మని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమ వుతుందని తెలిపారు. సమస్యలన్నిం టినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.అందువల్లే ఆలస్యం: మంత్రి నారాయణరాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్య లకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్థం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు.త్వరలో డీపీఆర్ సిద్ధం: ఎమ్మెల్యే శ్రావణ్‌రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం రెండు వైపుల మాత్రమే సర్వే రాళ్లు వేయగలిగామన్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సెట్ అయ్యాక మిగిలిన రెండు వైపులా సర్వే రాళ్లు వేస్తామని చెప్పారు. రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని.. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ రావాలని తెలిపారు. రాజధాని గ్రామాల్లో శ్మశానాలు లేవన్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని అన్నారు. త్వరలో డీపీఆర్ రెడీ చేస్తామని.. డీపీఆర్ తయారు చేశాక గ్రామ సభలు పెట్టి నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

# తమిళంలో పలకరించిన భువనేశ్వరి ఎలారిక్కిం సౌగ్యమా అంటూ



**కుప్పం(చిత్తూరు):** సీఎం సతీమణి, ఎన్టీయార్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం శాంతి పురం, రామకుప్పం మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు విశేషాలు చోటు చేసుకున్నాయి. శాంతిపురం మండలం తుమ్మిశి పెద్ద చెరువు, రామకుప్పం మండలం విజలాపురం చెరువులవద్ద ఆమె జలహారతి ఇచ్చారు. ఆయా చెరువులవద్దకు పెద్దయెత్తున ప్రజలు తరలివచ్చారు. చెరువుల పరిసరాలు టీడీపీ జెండాలతో పసుపుమయమయ్యాయి. చంద్రబాబు జిందాబాద్ అన్న నినాదాలతో మార్మోగాయి. శాంతిపురం మండలం కడప ల్లెనుంచి తుమ్మిశి చెరువు దాకా భువనేశ్వరి ఆర్టీసీ బస్సులో మహిళలతో కలసి ప్రయాణించారు. స్త్రీ శక్తి పథకం గురించి, తద్వారా వారికి చేకూరుతున్న లబ్దిని గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా బస్సులోని అందరికీ ఆధార్ కార్డు చూసి, మహిళా కండక్టర్ జీరో ఫేర్ టికెట్టు ఇచ్చింది. అదే బస్సు లో ప్రయాణిస్తున్న భువనేశ్వరిని కూడా ఆధార్ కార్డు చూపిం చమని కోరింది. అయితే ఆధార్ కార్డు తనవద్ద లేదని, ఫోన్‌లో ఉన్నా, దాన్ని ఇంటివద్దనే మరచిపోయానని భువనేశ్వరి సమా ధానం ఇచ్చింది. ఆధార్ కార్డు చూపించకుంటే టికెట్టు తీసుకో వాల్సిందేనని కండక్టర్ చెప్పడంతో భువనేశ్వరి టికెట్టు కొనుగోలు చేసింది.నడింపల్లెలో మహిళలతో ముఖాముఖి సంభాషించిన భువనేశ్వరి తాను తరచూ కుప్పం వస్తున్న కారణం ఏమిటో వివరించారు. మూడు నెలలకోసారి కుప్పం వచ్చి ప్రజలను పలకరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రాభివృద్ధి యజ్ఞంలో ఆయనకు టైం చిక్కడం లేదన్నారు. దీంతో కుప్పం వెళ్లి ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుని తనకు చెప్పాల్సిందిగా చంద్రబాబే తనను అడిగారన్నారు. అందుకే ఆయన బదులుగా తాను కుప్పం వస్తున్నానని రహస్యాన్ని విప్పారు. అంతేకాదు భువనేశ్వరి తన ప్రసంగాన్ని ఎలారిక్కిం సౌగ్యమా (అందరూ బాగున్నారా) అంటూ తమిళంలో ప్రారంభించారు. సుమారు 50 సెకండ్లపాటు సభలోని మహిళలను తన తమిళ సంభాషణతో అలరించారు. కుప్పం నియోజకవర్గం తమిళనాడు సరిహద్దుల్లో ఉండడంతో ఇక్కడ తమిళ భాష మాట్లాడే ప్రజలు ఎక్కువ. అందుకనే ఆమె తమిళంలో ప్రసంగాన్ని ప్రారంభించారు.అంతకు ముందు స్థానిక మహిళలు కొందరు కోలాటమాడారు. వారితో కలిసి భువనేశ్వరి కూడా అడుగులు వేశారు. శాంతిపురం మండలం కెనమాకులపల్లెలో మొక్కలు నాటే కార్యక్రమానికి భువనేశ్వరి శ్రీకారం చుట్టారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పరిరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. కెనమాకులపల్లెలో నూతనంగా నిర్మించిన లక్ష్మీ వైభవ్ కాంప్లెక్స్‌ను భువనేశ్వరి ప్రారంభించారు.-రామకుప్పం మండలం విజలాపురం నుంచి ప్రయాణిస్తున్న సమయంలో మార్గమధ్యంలో చిన్నారులను చూసి వాహనం దిగారు. వారివద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.

# జిల్లాకు గుడ్ న్యూస్ వచ్చేసింది మంత్రి కొండపల్లి కృషితో




**విజయనగరం:** విజయనగరం జిల్లాలో మరో భారీ పరిశ్రమ రానుంది. అందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివా సరావు గట్టి ప్రయ త్నమే చేశారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్న తమ జిల్లాలో పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పలుమార్లు కలిసి ఆయన్ను ఒప్పించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం భూమిని కేటాయిస్తూ నిర్ణయం కూడా తీసుకుంది. పరిశ్రమ ఏర్పాటుపై వడివడిగా అడుగులు వేస్తుంది. గుర్ల మండలం కెల్ల సమీపంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పరిశ్రమ ఏర్పాటుకు సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్ సంస్థ ముందుకు రావడంతో ప్రభుత్వం మొత్తం 1,085 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం సంస్థ రూ. 8,570.50 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఏడాదికి 2 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ యూనిట్ రెండు దశల్లో నిర్మాణం కానుంది. ప్లాంట్ ఏర్పాటు ద్వారా 750 మందికి ప్రత్యక్ష ఉపాధి లభించనుంది.అదనంగా టౌన్‌షిప్ కోసం 97 ఎకరాలు, రైల్వే సైడింగ్ కోసం 53 ఎకరాలు కేటాయించనున్నారు. అందుకోసం జిల్లాలో విస్తీర్ణపరంగా పెద్ద మండలం అయినా, గుర్లలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకుంది. ఈ మండలంలో 47 పంచాయతీలు, 52 గ్రామాలు ఉన్నప్పటికీ స్థానికంగా పెద్దగా ఉద్యోగ, ఉపాధి లేక వేలాది మంది యువకులు విజయనగరం, విశాఖపట్టణం వెళ్లి చిన్నచితకా పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తుంది. పరిశ్రమ ఏర్పాటుకు కావలసిన నీటి వనరులు కూడా ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గడిగడ్డ రిజర్వాయర్, తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టులు కూడా ఇక్కడ ఉండటంతో పరిశ్రమకు సరిపడా నీరు ఇవ్వొచ్చన్న అంచనా వేస్తున్నారు. అయితే పరిశ్రమ ఏర్పా టు కోసం కావలసిన భూమిని ఎస్ఎస్ఆర్ పేట, సోలిపి, సోమ రాజుపేట, మన్యపురిపేట, బెల్లానపేట, దమరసింగి గ్రామాల్లో భూముల సేకరణ చేసినట్లు తెలుస్తుంది. ఈ గ్రామాల్లోనే ప్రభుత్వం భూములను గుర్తించి రికార్డులను సిద్ధం చేశారు. ఎస్ఎస్ఆర్ పేట నుంచి కొండచుట్టు ప్రక్క ప్రాంతాల్లో భూములను సర్వే చేశారు. వాటిలో కెల్ల రెవెన్యూ పరిధిలో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. స్టీల్ ప్లాంట్ కోసం కావలసిన మొత్తం 1,080 ఎకరాల సర్వే కూడా పూర్తయింది. కాబట్టి ఇక అనుమతులు అయితే నిర్మాణం ప్రారంభానికి లైన్ క్లియర్ అయినట్లే.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ఢిల్లీ ఉగ్రదాడి దర్యాప్తు- రూ.5 లక్షలతో ఏకే 47 కొనుగోలు చేసిన ముజిమ్మల్- పేలుడు పదార్థాల నిల్వకు డీప్ ఫ్రీజర్



**ఢిల్లీ:** ఉగ్రదాడి కేసును దర్యాప్తు చేస్తున్న నిఘా సంస్థలు విస్తృతమైన అంతర్జాతీయ ఉగ్రవాద నెట్‌వర్క్, హ్యాండ్లర్లు, బహుళ సమన్వయ దాడులకు సంబంధించిన సన్నాహాలుకు సంబంధించిన వివరాలను వెలికితీశాయి. ఫరీదాబాద్‌లో 2500 కిలోల అమ్మోనియం నైట్రేట్ స్వాధీనం చేసుకున్న తర్వాత అరెస్టైన నిందితుడు ముజమ్మిల్ రూ. 5 లక్షలకు పైగా ఖర్చు చేసి ఏకే-47 రైఫిల్‌ను కొనుగోలు చేసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అయితే ముజమ్మిల్ అరెస్ట్ తర్వాతఏకే-47 రైఫిల్‌ను మరో నిందితుడు ఆదీల్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నాయి. ఆయుధ కొనుగోలు వెనుక ఒక బలమైన లింక్ ఉన్నట్లు వెల్లడించాయి.నిఘా వర్గాల ప్రకారం, ఫరీదాబాద్ మాడ్యూల్‌లోని ప్రతీ నిందితుడు వేరే హ్యాండ్లర్?కు రిపోర్ట్ చేశాడు. ముజమ్మిల్ హ్యాండ్లర్ వేరేగా ఉండగా, ఢిల్లీ పేలుడు నిందితుడు ఉమర్ మరొకరికి రిపోర్ట్ చేశాడు. మన్సూర్, హాషీమ్ అనే ఇద్దరు కీలక హ్యాండర్లు మాడ్యూల్ మొత్తం కార్యకలాపాలను పర్యవేక్షించారు. ఈ హ్యాండ్లర్లు అన్ని స్థాయిల్లో పనిచేస్తున్నారు. ఢిల్లీ కారు పేలుడు నిందితులు 2022లో ముజమ్మిల్, ఆదీల్, ముజఫర్ అహ్మద్ తెహ్రిక్-ఈ-తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధం ఉన్న ఒకాసా అనే వ్యక్తి సూచనల మేరకు తుర్కియేకు వెళ్లారు. అక్కడి నుంచి వారు అఫ్గానిస్థాన్‌కు వెళ్లాల్సి ఉంది. కానీ దాదాపు వారం రోజులు వేచి ఉంచిన తర్వాత హ్యాండ్లర్ వెనక్కి తగ్గాడు. దీంతో వెళ్లలేదు.టెలిగ్రామ్ ద్వారా సంభాషణలుఒకాసా టెలిగ్రామ్ ఐడీ ద్వారా ముజమ్మిల్‌తో సంభాషించాడని దర్యాప్తు అధికారులు కనుగొన్నారు. ఆ తర్వాత వారి కమ్యూనికేషన్ మరింత పెరిగింది. ఢిల్లీ బ్లాస్ ప్రధాన నిందితుడు ఉమర్ బాంబు తయారీ వీడియోలు, మాన్యువల్ లు, ఓపెన్ సోర్స్ కంటెంట్‌ను ఆన్‌లైన్‌లో అధ్యయనం చేశాడు. అతను నుహ్ నుంచి రసాయన పదార్థాలను, భగీరత్ ప్యాలెస్, ఫరీదాబాద్ ఎన్ఐటీ మార్కెట్ నుంచి ఎలక్ట్రానిక్ భాగాలను సేకరించాడు. రసాయనాలను నిల్వ చేయడానికి, పేలుడు మిశ్రమాన్ని సిద్ధం చేయడానికి అతను డీప్ ఫ్రీజర్‌ను కూడా కొనుగోలు చేశాడు. సమ్మేళనాన్ని స్థిరీకరించడానికి, ప్రాసెస్ చేయడానికి ఫ్రీజర్?ను ఉపయోగించాడు. ఇద్దరు నిందితుల మధ్య గొడవఫరీదాబాద్‌లోని అల్-ఫలా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ముజమ్మిల్, ఉమర్ మధ్య డబ్బు విషయంలో పెద్ద గొడవ జరిగింది. ఈ సంఘటనను విశ్వవిద్యాలయంలో అనేక మంది విద్యార్థులు చూశారు. ఘర్షణ తర్వాత పేలుడు పదార్థాలు ఉన్న తన ఎర్ర ఎకో స్పోర్ట్ కారును ముజిమ్మల్‌కు ఉమర్ అప్పగించాడు. ఈ మాడ్యూల్ బహుళ ప్రదేశాలలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడానికి, ఏకకాలంలో దాడులు చేయడానికి ప్రణాళిక వేసింది. అంతలోనే ఫరీదాబాద్‌లో భారీగా పేలుడు పదార్థాలు పట్టుబడ్డాయి. అయితే నవంబరు 10న ఉమర్ కారు బాంబు ద్వారా 15 మంది ప్రాణాలను పోగొట్టాడు. అలాగే ఈ దాడిలో ఉమర్ నబీ కూడా మరణించాడు.అయితే ఈ కేసులో ఇప్పటికే నలుగురు ప్రధాన నిందితులు, పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్, అనంతనాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్, షోపియాన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్‌లను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అదుపులోకి తీసుకుంది. ఢిల్లీ ఉగ్ర కుట్రలో పాల్గొన్న విస్తృత నెట్‌వర్క్, ఆర్థిక మూలా లు, అంతర్జాతీయ హ్యాండ్లర్లను గుర్తించడానికి ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది.

# తమిళనాడు ఎన్నికలు- డీఎంకేతో సీట్ల పంపకాలపై కాంగ్రెస్ ప్యానెల్ ఏర్పాటు



**తమిళనాడు:** 2026 తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. ఇప్పటికే పార్టీల మధ్య పొత్తులపై చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో దూకుడుగా ఉంది. అధికార డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. డీఎంకేతో సీట్ల పంపకాలపై చర్చలు జరిపేందుకు హస్తం పార్టీ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు తమిళనాట విజయ్ తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీతో కాంగ్రెస్ పొత్తుపై వస్తున్న వార్తలకు కూడా చెక్ పెట్టింది.అధికార డీఎంకేతో చర్చలు జరపడానికి నియమించిన కమిటీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ఐదుగురు సభ్యులు ఉన్నారు. ఈ విషయాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సెల్వపెరుంతగై తెలిపారు. ఈ బృందానికి తమిళనాడు, పుదుచ్చేరి పార్టీ ఇన్?ఛార్జ్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. సెల్వపెరుంతగై, శాసనసభాపక్ష నాయకుడు ఎస్.రాజేశ్? కుమార్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.మరోవైపు ఈ కమిటీ ఏర్పాటును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం స్వాగతించారు. ఇది కూటమి ఐక్యతను బలపరుస్తుందని అన్నారు. అంతేకాకుండా పొత్తుపై వస్తున్న వార్తలకు చెక్ పెడుతుందని? చెప్పారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకేతో కాకుండా నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీతో చేతులు కలపవచ్చని వార్తలు ప్రచారం జరిగాయి. చిదంబరం వ్యాఖ్యలతో టీవీకే పొత్తు లేనట్లుగానే తెలుస్తోంది.

# యుద్ధవిమానం కూలడం దురదృష్టకరం, దర్యాప్తు జరుగుతోంది




**దుబాయ్ :**ఎయిర్ షోలో భారత్‌కు చెందిన తేజస్ ఫైటర్ జెట్ కుప్పకూలడంపై కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ స్పందించారు. యుద్ధవిమానం కూలడం దురదృష్టకరమని అన్నారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిగే వరకూ దీనిపై ఎలాంటి నిర్ధారణకు రాలేమని ఆయన స్పష్టం చేశారు."ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరం. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. పూర్తి దర్యాప్తు జరిగే వరకూ ఈ ఘటనపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేం" - కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ఈ ప్రమాదంపై గతంలో భారత వైమానిక దళంలో పనిచేసిన పలువురు రిటైర్డ్ అధికారులు కూడా స్పందించారు. తేజస్ విమాన ప్రమాదాన్ని పరిశీలిస్తే పైలట్ నియంత్రణ కోల్పోవడం లేదా గురుత్వాకర్షణ శక్తి ఒత్తిడి తీవ్రమై అతను స్పృహ కోల్పోయి ఉండవచ్చని కెప్టెన్ అనిల్ గౌర్ (రిటైర్డ్) అన్నారు. కాక్‌పిట్ నుంచి పూర్తి డేటాను సేకరించిన తర్వాత మాత్రమే ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన కారణాలను తెలుసుకోగలమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో నమన్ సయాల్ (పైలెట్) ప్రాణాలు కోల్పోవడం విచారకరమైన విషయం. ఒకవేళ పైలట్లు కాళ్లలో రక్తం నిలిచిపోకుండా ఉండటానికి జి-సూట్ ధరిస్తారు. దానితో కూడా సమస్య అయి ఉండవచ్చని తెలిపారు. పైలట్ కుటుంబానికి నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను అంటూ కెప్టెన్ అనిల్ గౌర్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరిగిన కుటుంబం పట్ల విచారం వ్యక్తం చేస్తూ భారత వైమానిక దళం ఒక ప్రకటన విడుదల చేసింది. " దుబాయ్ ఎయిర్ షోలో వైమానిక ప్రదర్శన సందర్భంగా ఐఏఎఫ్ తేజస్ విమానం ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పైలట్ మరణించడం చాలా బాధాకరమైన విషయం. ప్రాణనష్టం పట్ల ఐఏఎఫ్? తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది. ఈ సమయంలో పైలెట్? కుటుంబానికి అండగా నిలుస్తాం" అని తెలిపింది. పైలట్ మరణానికి గల కారణాలని నిర్ధారించడానికి విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఐఏఎఫ్? తెలిపింది.ప్రమాదం ఎలా జరిగిందంటే ఫైటర్ జెట్ కూలిన నేపథ్యంలో విన్యాసాలు జరుగుతున్న దుబాయ్ వరల్డ్ సెంట్రల్?లోని అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద నల్లటి పొగ ఆకాశాన్ని అలుముకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా సైరన్లు మోగాయి. యుద్ధ విమానం ఒక్కసారిగా కూలి మంటలు చెలరేగిన దృశ్యాలు సోషల్? మీడియాలో వైరల్‌గా మారాయి. నెగెటివ్ జీ-ఫోర్స్ టర్న్ నుంచి పైలట్ యుద్ధవిమానాన్ని వెనక్కి మళ్లించే క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాల సమయంలో ప్రదర్శన చేస్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలట్ మృతి చెందారు. ఈ ఘటనపై భారత వైమానక దళం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. దీనిపై సమగ్ర విచారణ జరపాలంటూ కోరింది.

# చైనా అవకాశవాదం- 'ఆపరేషన్ సిందూర్'లో పాక్ ద్వారా ఆధునిక ఆయుధాల పరీక్ష




**అమెరికా :** అత్యాధునిక ఆయుధ పరీక్షలపై అమెరికా కీలక విషయాలను వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌ను చైనా తనకు అనుకులంగా వాడుకుందని పేర్కొంది. భారత్-పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణను అవకాశంగా ఉపయోగించుకుని తమ అత్యాధునిక ఆయుధాలను చైనా పరీక్షించిందని తెలిపింది. రక్షణ సామర్థ్యాలను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించుకోవడానికి, ఆయుధాల అమ్మకాలను ప్రోత్సహిం చడానికి ఈ ఘర్షణను చైనా ఓ అవకాశంగా చూసిందని వెల్లడించింది.భారత్‌తో పోరులో పాకిస్థాన్ ఎక్కువగా చైనా ఆయుధాలనే వాడింది. తద్వారా చైనా తమ ఆయుధాలను వాస్తవ యుద్ధంలో పరీక్షిం చుకుంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు కూడా ఈ ఘర్షణను చైనా ఉపయోగించుకుంది. భారత్-పాక్ ఘర్షణ సమయంలో తన ఆయుధ సంపత్తిలో ఉన్న హెచ్‌క్యూ-9 వాయు రక్షణ వ్యవస్థ, పీఎల్-15 గగనతల క్షిపణులు, జే-10 ఫైటర్ విమానాలను చైనా పరీక్షించిందని అమెరికా నివేదిక పేర్కొంది. భారత్-పాక్ మధ్య ఘర్షణలు ముగిసిన తర్వాత 40 జే-35 ఐదో తరం యుద్ధ విమానాల్ను, కేజే-500 విమానాలతో పాటు బాలిస్టిక్ క్షిపణులను పాక్‌కు విక్రయించడానికి చైనా ముందుకొచ్చినట్లు తెలిపింది. ఈ ఏడాది జూన్‌లో ఇరుదేశాల మధ్య దీనిపై ఒప్పందం కుదిరినట్లు వెల్లడించింది.ఆయుధాలు అమ్ముకోవడమే లక్ష్యంగా!భారత్, పాక్ సంక్షోభ సమయంలో వాడిన ఆయుధాలు విజయవంతమయ్యాయని చైనా రాయబార కార్యాలయాలు గొప్పగా ప్రచారం చేసుకున్నట్లు ఈ నివేదికలో అమెరికా స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ యుద్ధ విమానాల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చైనా ఓ తప్పుడు ప్రచార కార్యక్రమాన్ని పేర్కొంది.

# హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదు



**ఇంఫాల్:** ప్రపంచాన్ని నిలబెట్టడంలో హిందూ సమాజం కీలకమని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచానికే ఉనికి ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రతి దేశం అన్ని రకాల పరిస్థితులను చూసిందని, యునాన్ (గ్రీస్) మిస్ర్ (ఈజిప్టు), రోమ్ వంటి సామ్రాజ్యాలు, నాగరికతలు కనుమరుగైనా హిందూ సమాజం చెక్కుచెదరలేదని చెప్పారు.జాతుల మధ్య ఘర్షణలతో ఇటీవల కాలంలో అట్టుడికిన మణిపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోహన్ భాగవత్ మాట్లాడుతూ, హిందూ సమాజం ధర్మానికి ప్రపంచ సంరక్షుడిగా ఉందన్నారు. భారత్ అంటే అమర నాగరికతకు పేరని, సమాజంలో అలాంటి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నందునే హిందూ కమ్యూనిటీ చెక్కుచెదరకుండా ఉందని, హిందువులు ఉనికి కోల్పోతే ప్రపంచమే ఉనికి కోల్పోతుందని అన్నారు. ఇండియాలో ఉన్నవారంతా హిందువులేనని, హిందూ వారసత్వానికి చెందిన వారే ముస్లింలు, క్రిస్టియన్లని చెప్పారు.ఆర్థిక స్వావలంభనదేశ పటిష్టతకు ఆర్థిక స్వావలంభన చాలా కీలకమని మోహన్ భాగవత్ అన్నారు. దేశ నిర్మాణంలో మిలటరీ సామర్థ్యం, నాలెడ్జ్ కెపాసిటీకి సమ ప్రాధాన్యత ఉందని చెప్పారు. దేశ నిర్మాణం జరగలాంటే బలం కావాలని, బలం అంటే ఆర్థిక సామర్థ్యమని చెప్పారు. ఆధిపత్యం అనే పదానికి ఒక్కోసారి విపరీత అర్థం వస్తుందన్నారు. అయితే మన దేశ ఆర్థిక వ్యవస్థ ఎవరిపైనా ఆధారపడకూడదని అన్నారు. ఇదేమంత కష్టమైన పని కూడా కాదని చెప్పారునక్సలిజం తగ్గుముఖం పట్టడంపై మాట్లాడుతూ, నక్సలిజాన్ని ఇంకెంత మాత్రం సహించేది లేదని సమాజం నిర్ణయించుకోవడమే ఇందుకు కారణమని అన్నారు. బ్రిటిష్ వారిపై జరిగిన స్వాతంత్ర్య పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. 'బ్రిటిష్ సామాజ్యంలో రవి అస్తమించడు. కానీ ఇండియాలో వారి సూర్యుడు అప్పటికే అస్తమించాడు. 90 ఏళ్లపాటు ప్రయత్నాలు సాగించాం. అణచివేతకు ఎన్నడూ తలవంచలేదు. కొన్నిసార్లు మన గళం బలహీనంగా ఉండి ఉండ వచ్చు, కొన్ని సార్లు బలంగా వినిపించి ఉండవచ్చు. కానీ మన ఎన్నడూ మూగవోలేదు' అని మోహన్ భాగవత్ వివరించారు.

# ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి



**పశ్చిమబెంగాల్ :** పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎ పశ్చిమబెంగాల్ లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. 'ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..' అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.నదియా జిల్లా శాస్తితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు.ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# అల్ ఫలా యూనివర్సిటీకి ఎన్‌సీఎంఈఐ నోటీసుల




ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటనకు సంబంధించి దర్యాప్తు వేగంగా కొనసాగుతుంది. ఈ ఉగ్రవాద చర్యతో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫరీదా బాద్‌లోని 'అల్-ఫలా యూనివర్సిటీ'పై కొరడా ఝుళిపి ంచేందుకు జాతీయ మైనారిటీ విద్యాసంస్థల కమిషన్ (ఎన్‌సీఎ ంఈఐ) సిద్ధమవుతోంది. అందులో భాగంగా ఎన్‌సీఎంఈఐ యూనివర్సిటీకి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈ వర్సిటీకి ఉన్న 'మైనారిటీ' హోదాను ఎందుకు రద్దు చేయకూడదో కారణాలు చెప్పాలంటూ ఎన్‌సీఎంఈఐ అడిగింది.పేలుడుతో లింకులు నవంబర్ 10న ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 15మంది మరణించారు. ఈ దారుణానికి పాల్పడిన డాక్టర్ ఉమర్ నబీ (పేలుడు పదార్థాలున్న కారును నడిపిన వ్యక్తి), ఈ కుట్రలో మరో నిందితుడు డాక్టర్ ముజమ్మిల్ షకీల్ ఇద్దరూ అల్-ఫలా యూనివర్సిటీలో పనిచేసినవారే. విద్యా సంస్థ ముసుగులో ఉగ్రవాద కార్యకలాపాలకు ఇది అడ్డాగా మారిందన్న అనుమానాలతో కమిషన్ ఈ తీవ్రమైన చర్యకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.డిసెంబర్ 4న విచారణ మైనారిటీ కమిషన్ వర్గాల ప్రకారం, యూనివర్సిటీకి ఉన్న మైనారిటీ హోదాను ఎందుకు వెనక్కి తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులో ఎన్‌సీఎంఈఐ పేర్కొంది. ఈ కేసు విచారణను డిసెంబర్ 4వ తేదీకి షెడ్యూల్ చేసింది. వర్సిటీ రిజిస్ట్రార్‌తో పాటు హరియాణా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి కూడా నివేదిక సమర్పించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 30(1) ప్రకారం మైనారిటీలకు విద్యాసంస్థలు స్థాపించుకోడానికి, నిర్వహించుకనేందుకు ప్రథమిక హక్కు ఉంది. కానీ, దేశ భద్రతకు ముప్పు వాటిల్లితే ఆ హోదాను సమీక్షించే అధికారం ఎన్‌సీఎంఈఐకు ఉందని ఆ నింబధలో ఉంది.ఛైర్మన్ ఆస్తికి ఎసరు ఇదే సమయంలో అల్-ఫలా గ్రూప్ ఛైర్మన్ జావాద్ అహ్మద్ సిద్ధిఖీకి మధ్యప్రదేశ్ సర్కారు మరో షాక్ ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ జిల్లాలో (మౌ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో) ఉన్న ఆయన పూర్వీకుల ఆస్తులు అక్రమ నిర్మాణాలని అధికారులు తేల్చారు. డిసెంబర్ 4న విచారణ మైనారిటీ కమిషన్ వర్గాల ప్రకారం, యూనివర్సిటీకి ఉన్న మైనారిటీ హోదాను ఎందుకు వెనక్కి తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులో ఎన్ సీఎంఈఐ పేర్కొంది. ఈ కేసు విచారణను డిసెంబర్ 4వ తేదీకి షెడ్యూల్ చేసింది. వర్సిటీ రిజిస్ట్రార్‌తో పాటు హరియాణా విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి కూడా నివేదిక సమర్పించా లంటూ ఆదేశాలు జారీ చేసింది. ఆ నిర్మాణాలు రక్షణ శాఖకు చెందిన భూమిలో ఉందని అధికారులు స్పష్టం చేశారు. మూడు రోజుల్లోగా ఆ కట్టడాన్ని తొలగించాలని కుటుంబ సభ్యులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. అలా చేయకపోతే బోర్డు అధికారులే స్వయంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలోనూ ఉగ్ర లింకులుఅల్-ఫలా యూనివర్సిటీకి ఉగ్రవాదం తో సంబంధాలు ఉండటం ఇది తొలిసారి కాదని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. ఇండియన్ ముజాహిదీన్ (ఐఎం) కీలక సభ్యుడు మీర్జా షాదాబ్ బేగ్ కూడా అల్-ఫలా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి. అతడు 2007లో ఇక్కడి నుంచే బి.టెక్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఏడాదికే, అంటే 2008లో జరిగిన అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్లలో అతడికి భాగస్వామ్యం ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. మరోవైపు, ఫరీదాబాద్ పోలీసులు శనివారం అల్-ఫలా యూనివర్సిటీ సమీపంలోని ధౌజ్ గ్రామంలో సోదాలు నిర్వహించారు. అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఒకవైపు మైనారిటీ హోదా రద్దు భయం, మరోవైపు ఛైర్మన్ ఆస్తుల కూల్చివేత నోటీసులు, ఇంకోవైపు ఉగ్రవాద లింకులపై దర్యాప్తుతో అల్-ఫలా యూనివర్సిటీ కష్టాల్లో కూరుకుపోయింది.

# అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం



**అమెరికా:** మరోసారి కాల్పుల కలకలం రేగింది. నార్త్ కరోలినా లో శుక్రవారం సాయంత్రం జరిగిన కాల్పుల ఘటనలో అనేక మంది గాయపడ్డారు. క్రిస్మస్ నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని (నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దాదాపు 200 మందికిపైగా హాజరయ్యారు. రాత్రి 7:30 గంటల సమయంలో అక్కడ కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో అనేక మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కాల్పులకు పాల్పడిన వ్యక్తిని పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, ప్రమాద సమయంలో అక్కడ 200 నుంచి 300 మంది ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# సుప్రీం తీర్పు...గవర్నర్ల వ్యవహారం

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల



కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళిసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడింది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలేదని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లు గానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండింగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పుడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి.

# మరోమారు షాక్ ఇచ్చిన బంగారం ధరలు

**• ఒక్కరోజే పది గ్రాములపై 1800 పెరుగుదల**



**హైదరాబాద్,నవంబర్22:** బంగారం కొనాలనుకునే వారికి ధరలు వరుస షాక్‌లు ఇస్తున్నాయి. తగ్గినట్టే తగ్గి భారీగా పెరుగుతున్నాయి. బంగారం ధరలుగతం పోల్చుకుంటే శనివారం భారీగా పెరిగాయి. ఒక్క రోజులోనే ఏకంగా పది గ్రాములపై 1800 రూపాయలు పెరిగింది. శుక్రవారం పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,23,980 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 22 క్యారెట్ల బంగారం ధర 1,13,650 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. 18 క్యారెట్ల ధర 92,900 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం 1,25,840 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల ధర 1,15,350 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. 18 క్యారెట్ల బంగారం ధర 94,380 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. 100 గ్రాములపై 300, కేజీపై 3 వేల రూపాయలు పెరిగింది. నిన్న(శుక్రవారం) 100 గ్రాముల వెండి ధర 16,100 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,61,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో 100 గ్రాముల వెండి ధర 16,400 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ ధర 1,64,000 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.

# పెళ్లి కాకముందే తల్లయిన యువతి

**• పుట్టిన బిడ్డను అమ్మేందుకు యత్నించి భంగపాటు**



**కరీంనగర్,నవంబర్22:** ఈ మధ్య కాలంలో శిశువు విక్రయాలు ఎక్కువయ్యాయి. అక్రమ సంబంధం ద్వారా పుట్టిన బిడ్డను అమ్మేసేం దుకు ప్రయత్ని స్తుంటారు కొందరు మహిళలు. మరికొన్ని చోట్ల బిడ్డను పోషించే స్థోమత లేక అమ్మకానికి పెట్టేస్తు న్నారు. ఇట మహిళ కూడా ఇలాంటి దారుణానికే పాల్పడింది. అప్పుడే పుట్టిన బిడ్డను విక్రయిం చేందుకు ప్రయత్నించి చివరకు ఊచలులెక్కబెడు తోంది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో యువతి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ యువతి ఓ వ్యక్తిని ప్రేమించింది. ప్రేమికుడి కారణంగా గర్భవతి అయిన యువతి.. మగబిడ్డకు జన్మనిచ్చింది. కానీ అతడు మోసం చేయడంతో బిడ్డను ఎలా పోషిం చాలో తెలియక దారుణ నిర్ణయిం తీసుకుంది. తన కు పుట్టిన బిడ్డను అమ్మకానికి పెట్టింది. ఏకంగా ఆరు లక్షలకు శిశువును విక్రయించేందుకు బేరం కుదిరింది. బిడ్డను విక్రయించేందుకు కొంతమంది మధ్యవర్తులుగా వ్యవహరించారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం చాకినివానిపల్లెకి చెందిన రాయమల్లు, లత దంపతులకు శిశువు విక్రయానికి ఒప్పందం కుదిరింది. విషయం తెలిసిన బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన కరీంనగర్ టూ టౌన్ పోలీసులు.. శిశువు విక్రయాన్ని అడ్డుకున్నారు.

# రాజధాని రైతులకు పూర్తి న్యాయం

**ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు**

**ఆరు నెలల్లో సమస్యల పరిష్కారం**

**ఇచ్చిన హామీ మేరకు అభివృద్ది పనులు పూర్తి**

**కోర్టు కేసులు, వైకాపా తీరువల్ల కొంత ఆలస్యం**

**త్రిసభ్య కమిటీలో సమస్యలపై విస్తృతంగా చర్చ**

**రైతులకు మంత్రులు నారాయణ, పెమ్మసానిల హామీ**



**అమరావతి,నవంబర్22:** రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ఏ రైతుకూ ఇబ్బంది లేకుండా చేయడమే లక్ష్యమని పురపాకల శాఖ మంత్రి నారాయణ అన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అన్యాయం జరగదని పేర్కొన్నారు.రాజధాని ప్రాంత రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించామని మంత్రి నారాయణ తెలిపారు. ఖచ్చితంగా ఆరు నెలల్లో రైతుల సమస్యలకు పరిష్కారం వస్తుందన్నారు. కోర్ట్ కేసులు.. ఇతర కారణాల వల్ల ఆలస్యం అయిందని చెప్పారు. ఒకరిద్దరు వాళ్ల స్వార్ధం కోసం చెప్పే అంశాలను నమ్మవద్దని మంత్రి అన్నారు. రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై సీఆర్డీఏ కీలక సమావేశం నిర్వహించింది. రాజధానిలోని సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఉన్నారు. సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, ముఖ్య అధికారుల తో కమిటీ సమావేశమైంది. దీనికి రైతు జేఏసీ ప్రతినిధులు హాజరయ్యారు. రైతులు లేవనెత్తిన అంశాలపై పరిష్కారం దిశగా కమిటీ సమాలోచనలు చేసింది. గతంలో జగన్ ప్రభుత్వ తీరు వల్ల రాజధానిలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాలని తమ కమిటీకి సీఎం సూచించారని తెలిపారు. రాజధానిలో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. జరీబు భూముల సమస్యకు 30 రోజుల్లో పరిష్కారం చూపిస్తాం. సీఆర్డీఏ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరీబు భూములను గుర్తిస్తారు. గ్రామ కంఠాల సమస్య కూడా పరిష్కరిస్తాం. లంక భూముల సమస్యను జగన్ జఠిలం చేశారు. దీనిపై వైకాపా నేతలు కోర్టులో కేసులు వేశారు. అసైన్డ్ భూములను కొందరు అమ్ముకుంటే జగన్ ప్రభుత్వం తప్పుబట్టి ఆపేసింది. మిగతా ప్రాంతాల్లో అసైన్డ్ చట్టానికి, రాజధానిలో అసైన్డ్ భూములకు వ్యత్యాసం ఉంది. ఈ సమస్య పరిష్కారానికి మూడు నెలల సమయం పడుతుంది. 90 శాతం రైతులకు ఎ÷-లాట్ల కేటాయింపు పూర్తయింది. రాబోయే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల అంచనాల ప్రకారం మౌలిక వసతులు కల్పిస్తాం. 20 రోజుల్లో డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. వచ్చే జూన్ నాటికి రాజధాని గ్రామాల్లో తాగునీరు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తాం, మరో వారం తర్వాత త్రిసభ్య కమిటీ సమావేశం అవుతుందని పెమ్మసాని అన్నారు. రాజధాని రైతుల సమస్యలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ శనివారం భేటీ అయ్యిందన్నారు.అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని కోసం 30 వేల మంది రైతులు 34 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఇంత మంది రైతులు ఉన్నప్పుడు అనుకున్నంత వేగంగా అన్నీ జరగవని చెప్పుకొచ్చారు. 700 ఎకరాల భూమిలో రైతులకు సమస్యలు ఉన్నాయని.. వీటిలో వివిధ కారణాలతో సమస్యలు వచ్చాయని తెలిపారు.సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలని భేటీలో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా జరిబు ల్యాండ్ సమస్యల విషయంలో నిజమైన జరిబు రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. దీనిలో కూడా 180 ఎకరాల్లో మాత్రమే సమస్య వచ్చిందని.. 30 రోజుల్లో నిజనిర్ధారణ చేసి పరిష్కారం చేస్తామని కేంద్రమంత్రి తెలిపారు. గ్రామ కంఠాల విషయంలో గైడ్ లైన్స్ పాటించకుండా చేసినందు వల్ల 36 ఎకరాల్లో సమస్యలు వచ్చాయని కేంద్రమంత్రి వివరించారు. గ్రామ కంఠాలలో ఎవ్వ రికైనా ఎక్కువ ఇచ్చినట్టు గుర్తిస్తే వాటిపై రీ సర్వే చేస్తా మన్నారు. 30 రోజుల్లో అడిషనల్ కమిషనర్ రిపోర్ట్ తీసుకొని పరిష్కరిస్తామన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో, జగన్ వచ్చాక లంక భూముల విషయంలో కోర్టు చిక్కులు ఏర్పడ్డాయని అన్నారు. అసైన్డ్ ల్యాండ్స్ విషయంలో అమ్ముకునే అవకాశం ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం కుదరదని చెప్పడంతో ఇబ్బందులు వచ్చాయన్నారు. 90 శాతం మందికిపైగా రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చేసినట్లు తెలిపారు. గ్రామాల వారీగా అభివృద్ధికి 20 రోజుల్లో 25 గ్రామాలకు డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. 2026 జూన్ నాటికి గ్రామాల్లో మౌలికవసతులను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. లే ఔట్‌లు ఇచ్చిన చోట సరిహద్దు రాళ్ళు పోయాయన్నారు. దీంతో డిసెంబర్ 5 నుంచి సరిహద్దు రాళ్ళ సమస్య పరిష్కరిస్తామన్నారు. అపోహలు నమ్మొద్దని రైతులకు చెబుతున్నామని.. రెండు వారాలకు ఒకసారి ఈ కమిటీ సమావేశమవుతుందని తెలిపారు. సమస్యలన్నింటినీ ఆరు నెలలలోగా పరిష్కరిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పష్టం చేశారు. రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్లలో సరిహద్దు రాళ్లు వేయాలని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# 2025 యాషెస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం






## తొలి టెస్టులో ఇంగ్లాండ్‌పై ఘన విజయం

## ఆసీస్‌ను ఊచకోత కోసిన ట్రావిస్ హెడ్

## 10 వికెట్లతో సత్తా చాటిన మిచెల్ స్టార్క్

ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. 205 పరుగుల లక్ష్యఛేదనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో 28.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని కైవసం చేసుకుంది.రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై టీ20 తరహా బ్యాటింగ్‌తో విరుచుకుపడ్డాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగి 36 బంతుల్లోనే హాఫ్ సెంచరీ నమోదు చేసిన ట్రావిస్ హెడ్.. 69 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అతని దూకుడైన బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదనుకున్న మ్యాచ్ ఏకపక్షంగా ముగిసింది. అతనికి తోడుగా మార్నస్ లబుషేన్(49 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించాడు.ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ ఒక్కడే రెండు వికెట్లు తీయగా.. మిగతా బౌలర్లు తేలిపోయారు. ఈ విజయంతో ఐదు టెస్ట్‌ల యాషెస్ సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ నవంబర్ 29 నుంచి కాన్‌బెర్రా వేదికగా ప్రారంభం కానుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే కుప్పకూలింది. హ్యారీ బ్రూక్(61 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఓలీ పోప్(58 బంతుల్లో 4 ఫోర్లతో 46), జెమీ స్మిత్(22 బంతుల్లో 6 ఫోర్లతో 33) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(7/58) ఏడు వికెట్లతో నిప్పులు చెరిగాడు. బ్రెండన్ డొగ్గెట్(2/27) రెండు వికెట్లు తీయగా.. కామెరూన్ గ్రీన్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 132 పరుగులకు ఆలౌటైంది. అలెక్స్ క్యారీ(26), కామెరూన్ గ్రీన్(24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ట్రావిస్ హెడ్(21) విఫలమయ్యాడు. బెన్ స్టోక్స్(5/23) ఐదు వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ (3/45) మూడు వికెట్లు పడగొట్టాడు. జోఫ్రా ఆర్చర్(2/11)కు రెండు వికెట్లు దక్కాయి.ఇక 40 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో రోజు రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ 164 పరుగులకు ఆలౌటైంది. గస్ అట్కిన్సన్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37), ఓలీ పోప్(57 బంతుల్లో 2 ఫోర్లతో 33) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(3/55)తో పాటు స్కాట్ బోలాండ్(4/33) నాలుగు వికెట్లు పడగొట్టాడు.బ్రెండన్ డొగ్గెట్(3/51) మూడు వికెట్లు తీసాడు. దాంతో ఆసీస్ ముందు 205 పరుగుల లక్ష్యం నమోదైంది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న ఈ వికెట్‌పై ఈ లక్ష్యాన్ని ఛేదించడం ఆసీస్‌కు కష్టమవుతుందని అంతా అనుకున్నారు. కానీ ట్రావిస్ హెడ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి టీ20 బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షం చేశాడు. ట్రావిస్ హెడ్ ఈ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసి కేవలం 21 పరుగులే చేశాడు. కానీ, చివరి ఇన్నింగ్స్‌లో ఓపెనింగ్ చేసే అవకాశం రావడంతో, దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నాడు. హెడ్ మొదటి నుంచే వేగంగా పరుగులు చేశాడు, పెర్త్ పిచ్‌పై కష్టంగా కనిపించిన 205 పరుగుల టార్గెట్‌ను సులభతరం చేశాడు. కేవలం 36 బంతుల్లోనే హెడ్ తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది యాషెస్ చరిత్రలో మూడవ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ రికార్డ్. ఆ తర్వాత కూడా హెడ్ ఆగకుండా కేవలం 69 బంతుల్లోనే తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ వేగంతో ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన వారి జాబితాలో హెడ్ సంయుక్తంగా మూడో స్థానానికి చేరుకున్నాడు. అలాగే, టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇది ఐదవ వేగవంతమైన సెంచరీ రికార్డు.ట్రావిస్ హెడ్ చేసిన ఈ సెంచరీ యాషెస్ సిరీస్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. యాషెస్ సిరీస్ చరిత్రలో ఇది రెండవ అత్యంత వేగవంతమైన సెంచరీ. హెడ్ తన 69 బంతుల సెంచరీతో గిల్‌బర్ట్ జెస్సోప్ రికార్డును బద్దలు కొట్టాడు. జెస్సోప్ 1902లో ఆస్ట్రేలియాపై 76 బంతుల్లో సెంచరీ కొట్టాడు. యాషెస్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు మాత్రం ఆడం గిల్‌క్రిస్ట్ పేరిట ఉంది. అతను 2006-07 యాషెస్‌లో కేవలం 57 బంతుల్లోనే సెంచరీ సాధించాడు.



# హల్దీ వేడుకలో స్మృతి మంధాన డ్యాన్స్

భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్, డాషింగ్ బ్యాటర్ స్మృతి మంధాన పెళ్లి సందడి మొదలైంది. రేపు (నవంబర్ 23) మ్యూజిక్ కంపోజర్ పలాష్ ముచ్చల్‌ను పెళ్లి చేసుకోబోతున్న స్మృతి మంధాన, తాజాగా జరిగిన తన హల్దీ వేడుకతో అభిమానులను ఆకట్టుకుంది. ఈ వేడుకలో మంధాన తన భారతీయ టీమ్ మేట్స్‌తో కలిసి ఉత్సాహంగా డ్యాన్స్ చేసింది. అంతా పసుపు రంగు దుస్తుల్లో మెరిసిపోతూ ఆ వేడుకకు ప్రత్యేక కళ తీసుకొచ్చారు. మంధాన హల్దీ వేడుక డ్యాన్స్ ఫ్లోర్‌పై ఏకంగా ఏడుగురు భారత క్రికెట్ స్టార్లు సందడి చేశారు. షఫాలీ వర్మ, రిచా ఘోష్, శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, శివాలి షిండే, రాధా యాదవ్, జెమీమా రోడ్రిగ్స్ వంటి ఆటగాళ్లు అందరూ పసుపు దుస్తుల్లో వచ్చి హల్దీ థీమ్‌కు మ్యాచ్ అయ్యారు. అందరూ కలిసి ఉత్సాహంగా పెళ్లి పాటలకు డ్యాన్స్ చేస్తూ, మంధాన పెళ్లి వేడుకను పండుగలా మార్చేశారు. ఈ స్నేహం, టీమ్ స్పిరిట్ చూడముచ్చటగా ఉంది. వరల్డ్ కప్ విన్నర్ షఫాలీ వర్మ, ఈ డ్యాన్స్ వీడియోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ దానికి లడ్కీ వాలే(వధువు తరపువారు) అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వేడుక కేవలం పసుపు వేడుక మాత్రమే కాదు, ఇదొక చిన్న క్రికెట్ రీయూనియన్ లా మారింది. ఇటీవల మహిళల వరల్డ్ కప్ గెలిచిన జట్టులోని సభ్యులుషఫాలీ, రాధా, రిచా, రేణుక, జెమీమా అందరూ కలిసి మంధాన పెళ్లి వేడుకలో పాల్గొనడం హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో స్మృతి మంధాన సహచర క్రీడాకారిణి అయిన శివాలి షిండే కూడా ఈ సెలబ్రేషన్‌లో భాగమైంది. చాలా రోజుల తర్వాత పబ్లిక్‌గా కనిపించిన శ్రేయాంక పాటిల్ కూడా ఈ వేడుకలో పాల్గొనడం అభిమానులను ఆకట్టుకుంది.స్మృతి మంధాన గురువారం రోజు తన టీమ్ మేట్స్‌తో కలిసి బాలీవుడ్ పాట సంఝో హెూ హీ గయాకు డ్యాన్స్ చేస్తూ సరదాగా తన ఎంగేజ్‌మెంట్‌ను కన్ఫర్మ్ చేసింది. శుక్రవారం రోజు పలాష్ ముచ్చల్ ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో భారత్ వరల్డ్ కప్ గెలిచిన ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై మంధాన కళ్లకు గంతలు కట్టి తీసుకొచ్చి, మోకాలిపై కూర్చుని ఉంగరం ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఆమె యస్ చెప్పింది అంటూ పలాష్ ఆ వీడియోకు క్యాప్షన్ ఇచ్చాడు.కాగా స్మృతి మంధాన ఇటీవల ముగిసిన వరల్డ్ కప్‌లో అద్భుతంగా ఆడింది. ఆమె 9 ఇన్నింగ్స్‌లలో 434 పరుగులు చేసి, ఒక ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత క్రీడాకారిణిగా నిలిచింది. ఫైనల్‌లో కూడా 45 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి, భారత్ టైటిల్ గెలవడంలో ముఖ్యపాత్ర పోషించింది.



# ఎలైట్ లిస్ట్‌లో రిషభ్ పంత్



గువాహటి వేదికగా భారత్- సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ టెస్టుకు దూరం కావడం వల్ల, రిషభ్ పంత్ పగ్గాలు అందుకున్నాడు. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్‌కు టెస్టుల్లో సారథ్యం వహించిన 38వ కెప్టెన్‌గా నిలిచాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా ఎంపిక అవ్వడంపై పంత్ మాట్లాడాడు. ఇది తనకు ఓ గౌరవం అని చెప్పాడు. 'కెప్టెన్‌గా ఒకే టెస్టుకు సారథ్యం వహించడం బాగా అనిపించదు. కానీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బీసీసీఐకి కృతజ్ఞతలు. ఏ పరిస్థితుల్లో అయినా సరే జట్టును నడిపించడం గర్వకారణమే. కొన్నిసార్లు సంప్రదాయబద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం బాగుంటుంది. మరికొన్నిసార్లు కొత్తగా ట్రై చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. కానీ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడం తెలిసి ఉండాలి. ఆటను ఆస్వాదిస్తూ జట్టు కోసం నేను చేయాల్సింది వంద శాతం చేస్తా' అని పంత్ మ్యాచ్‌కు ముందు ప్రెస్ కాన్ఫిరెన్స్‌లో పేర్కొన్నాడు.ఈ టెస్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడంతో పంత్ అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో భారత్ జట్టుకు సారథ్యం వహించిన రెండో వికెట్ కీపర్, బ్యాటర్‌గా నిలిచాడు. పంత్ కంటే ముందు మహేంద్రసింగ్ ధోనీ మాత్రమే (వికెట్ కీపర్, బ్యాటర్) టీమ్ఇండియాను టెస్టుల్లో నడిపించాడు. 100ఏళ్ల చరిత్ర ఉన్న భారత టెస్టు జట్టుకు ఈ ఇద్దరు వికెట్ కీపర్లే కెప్టెన్సీ వహించిన ఘనత అందుకున్నారు.టెస్టుల్లో అత్యధిక ప్లేయర్లు కెప్టెన్‌గా ఉన్న నాలుగో జట్టుగా భారత్ కొనసాగుతోంది. 1928లో భారత్ ఆడిన తొలి టెస్టు నుంచి ఇప్పటిదాకా జట్టుకు 38 మంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు.

# ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం

**• ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్: జితేష్ శర్మ**



ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 టీ20 టోర్నీలో టీమిండియా పోరాటం ముగిసింది. శుక్రవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సెమీఫైనల్లో జితేష్ శర్మ సారథ్యంలోని భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆద్యాంతం హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్.. ఆఖరికి బంగ్లాదేశ్ వశమైంది. అయితే సెమీఫైనల్లో తమ జట్టు ఓటమికి పూర్తి బాధ్యత తనదేనని కెప్టెన్ జితేష్ శర్మ తెలిపాడు. తానే మ్యాచ్‌ను ముగించాల్సిందని అభిప్రాయపడ్డాడు. తన బ్యాటింగ్ వైఫల్యంతో పాటు తప్పుడు నిర్ణయాల కారణంగానే భారత్-ఏ ఫైనల్ చేరలేకపోయిందని అంగీకరించాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్-ఏ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులు చేసింది. అనంతరం భారత్ కూడా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 194 పరుగులే చేసింది. దాంతో సూపర్ ఓవర్ ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే సూపర్ ఓవర్‌లో విధ్వంసకర బ్యాటర్, చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీని బ్యాటింగ్ పంపించకుండా జితేష్ శర్మ, రమణ్‌దీప్ సింగ్, అషుతోష్ శర్మలు బరిలోకి దిగారు.సూపర్ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో జితేష్ శర్మ, అషుతోష్ శర్మలు ఔటవ్వడంతో భారత్-ఏ ఒక్క పరుగు చేయకుండానే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం సూపర్ ఓవర్‌లో రెండు వికెట్లు కోల్పోతే ఆలౌటైనట్లు. అనంతరం బంగ్లాదేశ్.. తొలి బంతికే వికెట్ కోల్పోగా.. రెండో బంతిని సుయాష్ శర్మ వైడ్ వేయడంతో విజయం లాంఛనమైంది. ఈ టోర్నీలో అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్యలను సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ ఇద్దర్నీ ఆడించి ఉంటే భారత్ గెలిచేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన జితేష్ శర్మ.. వైభవ్ సూర్యవంశీని సూపర్ ఓవర్‌లో ఆడించకపోవడం వెనుక ఉన్న కారణాన్ని వెల్లడించాడు. ఈ ఓటమికి తనదే పూర్తి బాధ్యత అని కూడా చెప్పాడు. 'మా జట్టులో వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య పవర్ ప్లే ఆడటంలో మాస్టర్లు. డెత్ ఓవర్లలో నాతో పాటు అషుతోష్ శర్మ, రమణ్‌దీప్‌లు భారీ షాట్లు ఆడగలరు. ఈ క్రమంలోనే సూపర్ ఓవర్ లైనప్‌ను జట్టుగా నిర్ణయించాం. కానీ ఎవర్నీ ఆడించాలనే తుది నిర్ణయం మాత్రం నేను తీసుకున్నా. ఇదో అద్భుతమైన క్రికెట్ మ్యాచ్. ఈ ఓటమితో ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నాం. ఈ ఓటమికి పూర్తి బాధ్యత నాదే. జట్టులో సీనియర్ ఆటగాడిగా నేను ఈ మ్యాచ్‌ను ముగించాల్సింది. ఈ టోర్నీలో ఎన్నో విషయాలను నేర్చుకున్నాం. ఈ కుర్రాళ్లు ఏదో ఒక రోజు భారత్‌కు ప్రపంచకప్ అందిస్తారు. ప్రతిభ విషయంలో మా కుర్రాళ్లు ఆకాశాన్ని తాకుతున్నారు.

# ట్రావిస్ హెడ్ మా ఆశలను చిదిమేశాడు

**• ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ వెల్లడి**



ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ విధ్వంసకర బ్యాటింగ్‌తోనే యాషెస్ సిరీస్‌లో శుభారంభం అందుకోలేకపోయామని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. ఈ మ్యాచ్ పూర్తిగా తమ నియంత్రణలో ఉందని భావించామని, కానీ ట్రావిస్ హెడ్ తనదైన బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను లాగేసుకున్నాడని చెప్పాడు.పెర్త్ వేదికగా శనివారం ముగిసిన తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. బౌలర్లు ఆధిపత్యం చెలాయించడంతో రెండు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్(83 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 123) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20 తరహా బ్యాటింగ్‌తో హోరాహోరీ తప్పదని భావించిన మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించాడు.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బెన్ స్టోక్స్.. ట్రావిస్ హెడ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'ఈ పరాజయంతో షాక్‌కు గురయ్యాను. ట్రావిస్ హెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. దూకుడుగా ఆడాడు. ఇది ఓ గొప్ప ఇన్నింగ్స్. ఆసీస్ ఆటగాళ్లు చాలా ధైర్యంగా ఆడి.. మ్యాచ్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. క్రీజులో సెట్ అయితే భారీ ఇన్నింగ్స్ ఆడేందుకు ప్రయత్నించాలి. ట్రావిస్ హెడ్ తన విధ్వంసంతో మా ఆశలను చిదిమేశాడు. ఈ పిచ్‌పై రిస్క్ తీసుకొని ఆడినవారికే ఆశించిన ఫలితం దక్కింది. ముఖ్యంగా బౌలర్లపై ఒత్తిడి తెచ్చినవారే పరుగులు చేయగలిగారు.ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసేందుకు మేం మూడు, నాలుగు ప్రణాళికలను ప్రయత్నించాం.

TO-DAY TELANGANA Telugu News Paper

## ప్రభాస్ ఫౌజీపై ప్రీక్వెల్ ఊహాగానాలు...




ఇప్పటి వరకు రెబల్ స్టార్ 'ప్రభాస్' సీక్వెల్ మూవీస్ మాత్రమే చేశారు. రెండు భాగాలుగా వచ్చిన 'బాహుబలి' భారీ విజయాన్ని సాధించగా.. నెక్ట్స్ కల్కి 2, సలార్ 2 రెడీ అవుతున్నాయి. ఈ లిస్ట్‌లో రాజాసాబ్ కూడా ఉంది. అయితే ఇవన్నీ సీక్వెల్స్ మాత్రమే. ఇప్పుడు ఓ సినిమాకు ప్రీక్వెల్ ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న సినిమాల్లో 'ఫౌజీ' కూడా ఒకటి. సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగష్టులో ఈ సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ వారు భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఫౌజీ చిత్రానికి ప్రీక్వెల్ చేసే ప్లానింగ్‌లో ఉన్నారట రాఘవపూడి. ఇప్పటి వరకు వచ్చిన ఫౌజీ అవుట్ పుట్ పట్ల ప్రభాస్ చాలా హ్యాపీగా ఉన్నారట. హను వర్క్‌కు ఫిదా అవుతున్నాడట డార్లింగ్. అందుకే ఆయనతో మరో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా ఓ టాక్ ఉంది. ఇప్పుడు దాదాపుగా ప్రీక్వెల్ ఫిక్స్ అయినట్టేనని తెలుస్తోంది. అయితే ఫౌజీ రిజల్ట్‌ను బట్టి ఈ ప్రాజెక్ట్ ఉంటుందా?, ఉండదా? అనేది డిసైడ్ కానుంది. పౌజీ హిట్ అయితే ప్రీక్వెల్ ఉండే ఛాన్స్ ఉంది, లేదంటే లేదు. ఏదేమైనా ఫౌజీ మాత్రం మామూలుగా ఉండదనేది ఇండస్ట్రీ ఇన్‌సైడ్ టాక్. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. యుద్ధంలో పుట్టిన ప్రేమకథగా ఈ సినిమా ఉంటుందని ముందు నుంచి ప్రచారంలో ఉంది. మరి ఈసారి హను ఎలా ప్లాన్ చేస్తున్నాడో చూడాలి.

## మహిళలు బలహీనులు కాదు.. బలవంతులు

### నటి రష్మిక మందన్నా కామెంట్స్




ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో దూసుకెళ్తున్న హీరోయిన్ రష్మిక మందన్నా, భాష ఏదైనా పట్టించుకోకుండా వరుస సినిమా ప్రాజెక్టులతో బిజీగా గడుపుతోంది. అదే వేగంతో విజయాలు కూడా అందిపుచ్చుకుంటూ స్టార్ హీరో రేంజ్ ఫ్యాన్‌బేస్‌ను సంపాదించుకుంది. తాజాగా విడుదలైన 'గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న రష్మిక, సినిమాలకే కాకుండా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండి అభిమానులతో కంటిన్యూ టచ్‌లో ఉంటుంది. ఇటీవల ఆమె స్త్రీశక్తి గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. అమ్మాయిలంతా ఏకమై నిలిస్తే ఆ శక్తిని ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టంగా తెలిపింది. మహిళల మధ్య ఉండే భావోద్వేగ అనుబంధం వేరే స్థాయిలో ఉంటుందని, మంచి స్నేహితురాలితో దగ్గరైతే జరగబోయే విషయాలు ముందే అర్థమైపోతాయనే ఫీలింగ్ కలుగుతుందని చెప్పింది. స్త్రీలు ఒకరికొకరు మద్దతు ఇస్తే జీవితం మరింత సులభమవుతుందని, వారు బలహీనులు కాదు, ఎంతో ప్రేమతో, బలంతో ఉండే వ్యక్తులని రష్మిక పేర్కొంది. ఎల్లప్పుడూ తనతో ఉండే స్నేహితురాళ్లకు కృతజ్ఞతలు చెబుతూ, ప్రతి ఒక్కరి జీవితంలో కూడా ఇలాంటి మంచి ఫ్రెండ్స్ ఉండాలని కోరుకుంటు న్నానని ఆమె

## సినిమాలో ఎఐ ట్రెండ్

## మహ్మదన్ రఫీతో సోనూ నిగమ్ పాట


కృత్రిమ మేధ ఏఐ సంగీత రంగంలోనూ సరికొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేస్తోంది. ఏఐతో ఇప్పటి వరకూ దివంగత గాయకుల గొంతులను సినిమాల్లో వినిపించారు సంగీత దర్శకులు. ఇప్పుడీ ట్రెండ్‌ను గాయకుడు సోనూ నిగమ్ లైవ్ కాన్సర్ట్‌లోకి తెచ్చారు. లైవ్‌లో ఏఐ వినియోగించి దివంగత గాయకుడు మహమ్మద్ రఫీతో కలిసి డ్యుయెట్ పాడి ఔరా అనిపించారు. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో సోనూ నిగమ్ కాన్సర్ట్ ఏర్పాటు చేశారు. అందులో రఫీకి సోనూ నిగమ్ అద్భుతమైన నివాళు లర్పించారు. ఏఐ టెక్నాలజీని ఉపయోగించి రఫీతో గొంతుకలిపారు. స్క్రీన్‌పై రఫీ వీడియో, ఆయన



గొంతు వినిపించడంతో అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఇది మరపురాని అనుభూతి' అని అభిమానులు పేర్కొనగా, 'ఏఐని సరిగ్గా ఉపయోగించారు. ఇది కొత్త ట్రెండ్' అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు. 1924 డిసెంబరు 24న జన్మించిన ఆయన ఎన్నో భాషల్లో వేల పాటలు పాడి రికార్డులు సృషించారు. ఆయన బయోపిక్ తీసేందుకు బాలీవుడ్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి. ఇక సోనూ నిగమ్ హిందీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ సూపర్ హిట్ సాంగ్స్‌తో అలరిస్తున్నారు.

## మోహన రాగ మ్యూజిక్ లాంచ్ చేసిన మంచుమనోజ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు? సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని? ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్? యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో 'ప్యార్ మే






పడిపోయా' పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన 'అంతా బాగుంటాంద్రా' పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్,
సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. మోహన రాగ అనే పేరుకు తనకూ, తన కుటుంబానికీ ప్రత్యేకమైన అనుబంధం ఉందని తెలిపారు.

## వారణాసిలో మ్యూజిక్ అదుర్స్


### ఆరు పాటలుంటాయని హింట్ ఇచ్చిన కీరవాణి



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్‌లో ఉన్న సినిమా 'వారణాసి'. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీకి సంబంధించిన ప్రతి వార్త క్షణాల్లో వైరల్ అవుతోంది. ప్రజలు కూడా ఈ మూవీపై క్యూరియసిటీతో ఉన్నారు. తాజాగా చిత్ర సంగీత దర్శకుడు కీరవాణి ఈ సినిమాపై మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు. గోవా వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి) వేడుకలకు హాజరైన కీరవాణి.. 'వారణాసి'లో సంగీతం ఎవరూ ఊహించని స్థాయిలో ఉంటుందన్నారు. 'అభిమానులు ఈ చిత్రంలో అద్భుతమైన సంగీతాన్ని వింటారు. అంతకు మించి ఇప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి ఏం చెప్పలేను. 'వారణాసి'లో మొత్తం ఆరు పాటలు ఉంటాయి. మనం చేసే పని ఏదైనా కానీ.. దానిపై మనకు స్పష్టత, మనపై మనకు నమ్మకం ఉంటే ఏవిషయమూ గందరగోళంగా అనిపించదు. ఒత్తిడిగా కూడా ఉండదు. నాకు ఈ ప్రాజెక్ట్ విషయంలో ఎటువంటి గందరగోళం లేదని చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో 'రణ కుంభ' ఆడియో సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ సృష్టిస్తోంది. రాజమౌళి తెరకెక్కించే సినిమాలకు ఆయన సోదరుడు కీరవాణి సంగీతం అందిస్తారు. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి'లోని పాటలు నేటికీ సోషల్‌మీడియా రీల్స్‌లో వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇక వీరి కాంబోలో వచ్చిన 'ఆర్‌ఆర్‌ఆర్'లోని 'నాటు నాటు' పాటను ఆస్కార్ వరించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం 'వారణాసి'కి సంబంధించిన ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## పెళ్లి తర్వాత మరింత స్పీడ్..

### కొత్త ప్రయాణాన్ని మొదలు పెట్టబోతున్న కీర్తి సురేశ్





జాతీయ ఉత్తమ నటిగా గుర్తింపు పొందిన కీర్తి సురేశ్ తన కెరీర్‌లో మరో కీలక అడుగు వేయడానికి సిద్ధమవుతున్నారు. నటిగా ఉన్నత స్థాయిలో రాణిస్తున్న ఆమె, ఇప్పుడు దర్శకత్వం వైపు దృష్టి సారించారు. తాను సొంతంగా ఓ స్క్రిప్ట్ రాస్తున్నట్లు తాజాగా వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆమె నటిస్తున్న 'రివాల్వర్ రీటా' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. పెళ్లి తర్వాత హీరోయిన్ల కెరీర్ నెమ్మదిస్తుందనే అభిప్రాయాన్ని కీర్తి సురేశ్ పూర్తిగా మార్చేశారు. వివాహం తర్వాత కూడా వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తాను మహానటిగా వెండితెరపై ఆవిష్కరించిన సావిత్రి కూడా దర్శకురాలు కావడం, ఇప్పుడు కీర్తి కూడా అదే బాటలో పయనించాలని అనుకోవడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నటిస్తూనే దర్శకత్వం చేయడం అంత సులభం కాకపోయినా, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, తన భర్త సినిమాల్లోకి వచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. "ఆయనకు నటనపై ఆసక్తి లేదు, నాతో నటించే ఛాన్స్ లేదు" అని నవ్వుతూ చెప్పారు.